జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 24-5-2025 పేజీలు : 9

**జిల్లాలో ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఇలా..**

జిల్లా వ్యాప్తంగా 293 వివిధ ప్రైవేటు పాఠశాలలున్నాయి. ఇందులో 15 ప్రాథమిక పాఠశాలలు, 149 ప్రాథమికోన్నత పాఠశాలలు, 129 ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిల్లో సుమారు 68,019 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాలల్లో 3,072 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 16,996 మంది, ఉన్నత పాఠశాలల్లో 47,951 మంది విద్యను అభ్యసిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో 3,257 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా ఇందులో ప్రాథమిక పాఠశాలల్లో 146 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1,036 మంది, ఉన్నత పాఠశాలల్లో 2,075 మంది ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నట్లు విద్యాశాఖ రికార్డులు తెలుపుతున్నాయి. జిల్లాలో ప్రతీయేటా పలు ప్రైవేటు పాఠశాలలు ఎటువంటి అనుమతి లేకుండా హాస్టల్స్‌ను నిర్వహిస్తున్నారు. హాస్టల్ పేరుతో అదనపు ఫీజులను గుంజుతున్నాయి. ఎటువంటి సౌకర్యాలు లేని భవనాల్లో హాస్టల్స్ నిర్వహిస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో చాలా పాఠశాలలకు రెసిడెన్షియల్ అనుమతి లేనట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 80 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలున్నట్లు అంచనా. నాణ్యమైన భోజనం, వైద్యం, రక్షణ తదితర వసతులను కల్పించాల్సి ఉన్నప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి.

# నిబంధనలు బేఖాతరు

జగిత్యాల, మే 23: జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలలు నిబంధనలను గాలికి వదిలేస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ లేకుండా పోయింది. పాఠశాలల్లో యూనిఫాంలు, పుస్తకాల అమ్మకాల నిషేధంపై ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదు. పలు పాఠశాలల్లో ప్రతి సంవత్సరం యూనిఫాంలు, టై, బెల్టులు, పుస్తకాలను సైతం అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇవి విద్యార్థుల తల్లిదండ్రులకు ?భారంగా మారుతున్నాయి. కేవలం ఇరవై శాతం లోపు పాఠశాలలు మాత్రమే రూల్స్ పాటిస్తున్నాయి. ప్రధాన రహదారుల పక్కనే కొనసాగుతున్న స్కూళ్లకు ప్రహరీ లేకున్నా ట్రాఫిక్ నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇస్తున్నారన్న ఆరోపణలున్నాయి. జిల్లాలో చాలా పాఠశాలల్లో ఆట స్థలం లేదు. కొన్ని పాఠశాలల్లో ఆట స్థలం ఉన్నా పీఈటీలు లేరు. పలు పాఠశాలలు అనుమతుల సమయంలో బీఈడీ, పీజీ సర్టిఫికెట్లు ఉన్న వారిని చూపించి అర్హత లేని వారితో పాఠాలు చెప్పిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చాలా పాఠశాలలు నిబంధనలు పాటించనప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.




## రామగుండం లో గర్భిణి స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- గర్భిణీ స్త్రీలకు అందించే వైద్య సేవల పై రామగుండం మెడికల్ కళాశాలలో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ( ప్రజా జ్యోతి),

మే -23: గర్భిణి స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం వైద్య కళాశాలను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు అందించే వైద్య సేవల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

మిగతా 4లో...

## అత్యాధునిక వైద్యానికి కేరాఫ్ ప్రభుత్వాసుపత్రులు

- ప్రైవేట్ కు దీటుగా అత్యుత్తమ వైద్య సేవలు అందించండి..
- మంచి పేరు తీసుకురండి..శుక్రవారం సభ రిపోర్టులు గ్రామపంచాయతీల వారీగా సేకరించండి...
- తద్వారా తొలి దశలోనేవ్యాధుల నియంత్రణ...
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలపై ప్రత్యేక దృష్టి సారించండి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ బ్యూరో ,మే 23, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని వినియోగించుకునేలా వైద్యాధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. తద్వారా మంచి పేరు తీసుకురావాలని, ప్రభుత్వాసుపత్రులపై గౌరవం పెంచాలని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పీహెచ్సీల మెడికల్ ఆఫీసర్లు, వివిధ విభాగాల ప్రోగ్రాం ఆఫీసర్లతో వైద్యశాఖ పనితీరు.మాతా శిశు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా పనితీరును అడిగి తెలుసుకున్నారు. అత్యుత్తమ వైద్య సేవలు,డెలివరీల ప్రోత్సాహం,అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు.. ప్రజలకు ఏ రకంగా వైద్య సేవలు అందిస్తే ఆదరణ లభిస్తుందో. అన్న అంశాలపై జిల్లా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యానికి నిలయాలు ప్రభుత్వ ఆస్పత్రులు అనీ, వాటిని ఇంటిని చూసుకున్నట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ పేర్కొన్నారు.ఆస్పత్రులు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు వస్తారని చెప్పారు.

మిగతా 3లో...

# అత్యాధునిక వైద్యానికి కేరాఫ్ ప్రభుత్వాసుపత్రులు

- ప్రైవేట్ కు దీటుగా అత్యుత్తమ వైద్య సేవలు అందించండి..
- వైద్యాధికారులు పనితీరును మరింత మెరుగుపరుచుకోండి..
- మంచి పేరు తీసుకురండి..శుక్రవారం సభ రిపోర్టులు గ్రామపంచాయతీల వారీగా సేకరించండి...
- తద్వారా తొలి దశలోనేవ్యాధుల నియంత్రణ...
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలపై ప్రత్యేక దృష్టి సారించండి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో ,మే 23, (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని వినియోగించుకునేలా వైద్యాధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. తద్వారా మంచి పేరు తీసుకురావాలని, ప్రభుత్వాసుపత్రులపై గౌరవం పెంచాలని పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పీహెచ్సీల మెడికల్ ఆఫీసర్లు, వివిధ విభాగాల ప్రోగ్రాం ఆఫీసర్లతో వైద్యశాఖ పనితీరు.మాతా శిశు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా పనితీరును అడిగి తెలుసుకున్నారు. అత్యుత్తమ వైద్య సేవలు,డెలివరీల ప్రోత్సాహం,అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు.. ప్రజలకు ఏ రకంగా వైద్య సేవలు అందిస్తే ఆదరణ లభిస్తుందో. అన్న అంశాలపై జిల్లా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యానికి నిలయాలు ప్రభుత్వ ఆస్పత్రులు అనీ, వాటిని ఇంటిని చూసుకున్నట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ పేర్కొన్నారు.ఆస్పత్రులు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు వస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని, ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకునేలా మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యాధికారులు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, తద్వారా ప్రజల్లో మంచి గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న మందులను క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. రోగులు ఇబ్బందులు పడకుండా మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోగులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం



గ్రామసభ కు సంబంధించి రిపోర్టులు గ్రామపంచాయతీలు వారిగా సేకరించాలని ఆదేశించారు. తద్వారా ఆయా గ్రామాల్లో వ్యాధులను తొలి దశలోనే గుర్తించే అవకాశం ఉంటుందని, ఆ మేరకు వ్యాధిగ్రస్తులకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు మంచి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. మహిళలు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు అత్యధికంగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా యాంటీ వీనం.. డెంగీ.. మలేరియా నియంత్రణకు మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్లు, ఇతర వైద్యాధికారులు తరచూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేయాలని, తద్వారా మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకటరమణ, డిసిహెచ్ వీరారెడ్డి, డెమో రాజగోపాల్, ఇతర వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలి

### రామగుండం సిపి అంబర్ కిషోర్

**సుల్తానాబాద్ మే 23 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్, రౌడీయిజాన్ని



ఉక్కు పాదంతో అనిచివేసేందుకు కృషి చేస్తామని రామగుండం సిపి అంబర్ కిషోర్ జా అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్టేషన్ పరిసరాలను, రికార్డు రూమ్ తోపాటు రిసెప్షన్ కౌంటర్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదుతో వచ్చే వారి పట్ల గౌరవంగా వ్యవహరించాలని ఫిర్యాదును స్వీకరించి ఎస్ హెచ్ ఓ కు వివరించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి అన్నారు. అనంతరం మండలంలోని 27 గ్రామాలు సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో ఉన్న 15 వార్డుల గూర్చి ఎస్సై ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న వివాదాస్పద కాలనీలు సుభాష్ నగర్, మార్కండేయ కాలనీ., లతోపాటు గర్రెపల్లి గ్రామాల గురించి సీపీకి వివరించారు. రౌడీయిజం చేసేవారి నీ ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని వారిపై రౌడీ సీట్లు ఓపెన్ చేయాలని సూచించారు. మండలం గురించి పూర్తిగా అవగాహన తో ఉండాలని అన్నారు. రైల్వే లైన్ జాతీయ రహదారి లపై జరిగే ప్రమాదాల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో పెద్ద ఎత్తున ఉన్న రైస్ మిల్లులలో చేరే వివిధ రాష్ట్రాల కార్మికుల పూర్తి సమాచారాన్ని సేకరించిన అనంతరం మిల్లుల్లో పనికి చేర్చుకోవాలని తెలిపారు. అందరి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఉండాలని అన్నారు. అనంతరం పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. సి పి వెంట సిఐ సుబ్బారెడ్డి. ఎస్ఐ శ్రావణ్ కుమార్. లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్ ను సీపీ ఆకస్మిక తనిఖీ



**కరీంనగర్ క్రైం,మే 23 ,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ ను శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆకస్మిక తనిఖీ చేశారు,ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి,రికార్డులను పరిశీలించి వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు.బాధితులకు మహిళా పోలీస్ స్టేషన్ లో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించారు.వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు.కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అన్నారు.బాధితులకు భూమిక ద్వారా అందించే కౌన్సిలింగ్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.రానున్న లోక్ అదాలత్ లో రాజీపడేందుకు వీలున్న కేసులను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి,ఇన్స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి ప్రతిష్టలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీకార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్...

### ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళాలతో పాటు గజమాలను అందజేసిన మురళి గౌడ్..

**చిగురుమామిడి మే 23(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీ స్వయంభు పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో హైదరాబాద్ యూసఫ్ గూడా మాజీ కార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్ దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రతిష్టలో భారీ గజమాలను అందజేశారు.ఆంజనేయస్వామి నూతన ఆలయ నిర్మాణంలో భాగంగా ఆలయ అభివృద్ధి కమిటీకి లక్ష రూపాయలను అందజేసినట్లు చెప్పారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మురళి గౌడ్ తెలిపారు. భక్తులు చాలా సంవత్సరాలుగా కోరుకుంటున్న చిరకాల



వాంఛ అయిన విగ్రహ ప్రతిష్ట ఆలయ నిర్మాణం జరగడం చాలా సంతోషంగా ఉందని మురళి గౌడ్ పేర్కొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లాకలెక్టర్

**చొప్పదండి, మే 23(ప్రజా జ్యోతి):**
జిల్లా కలెక్టర్ పమేలసత్పతి చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు.సామాజిక ఆరోగ్య కేంద్రంలోని అవుట్ పేషెంట్ విభాగం, లేబరేటరీ, లేబర్ రూమ్, ఫార్మసీ స్టోర్స్ లో మందుల నిల్వలను పరిశీలించారు. 13 సంవత్సరముల పైబడిన మహిళలందరికీ 100శాతం స్క్రీనింగ్ అయ్యేటట్లుగా పూర్తి చేయాలని సూచించారు.ఈ హెల్త్ స్క్రీనింగ్ లో నాణ్యత పెంచాలన్నారు. షుగర్ వ్యాధి, అధిక రక్తపోటు వ్యాధి నిర్ధారణ అయిన వారందరికీ ప్రభుత్వ హాస్పిటల్ లో,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభించే మందులను



వాడేటట్లు ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాజిదా,చొప్పదండి వైద్యాధికారి శ్రీ కీర్తన సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల వద్ద సకాలంలో ధాన్యం దించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నిర్దేశిత గడువు లోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి**

**సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామంలోని లోని మిథీలా రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -23:రైస్ మిల్లుల వద్ద ధాన్యం సకాలంలో దించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామంలోని లోని మిథీలా ఇండస్ట్రీ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలిస్తున్నామని, మిల్లులో వద్ద ధాన్యం వేచి ఉండకుండా వెంటనే దించుకోవాలని, ఎక్కడ ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అందించిన ధాన్యానికి సంబంధించి సీ.ఎం.ఆర్. రైస్ ను నిర్దేశిత గడువు లోగా సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, డి.టి.సి.ఎస్.లు మహేష్, రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## నేడు రేపు కరీంనగర్లో తానాకాన్ 2025 సదస్సు..

**కరీంనగర్ బ్యూరో, మే 23, (ప్రజాజ్యోతి):**
తానాకాన్ 2025 డాక్టర్ల సదస్సు మే 24, 25 వ తేదీలలో స్థానిక కరీంనగర్ ప్రతిమ హొటల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సులో సమకాలీన అంశాలపై నిష్ణాతులైన వైద్య నిపుణులచే అవగాహన సదస్సులు నిర్వహించబడతాయని అలాగే చిన్నా మద్య స్థాయి హాస్పిటల్ ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ తీసుకోవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమానికి 33 జిల్లాల నుండి సుమారు 800 మంది డాక్టర్లు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని, వారంతా ఈ కార్యక్రమానికి హాజరై సమకాలీన వైద్య విద్యా అవగాహనలో పాల్గొంటారని కార్యక్రమ నిర్వాహకులు తెలియజేశారు.

## ప్రైమరీ ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ శిబిరం

**విద్య ప్రమాణాలపై 5 రోజులు శిక్షణ**

**మండల విద్యాధికారి హేమలత**

**జమ్మికుంట, మే23( ప్రజాజ్యోతి ):**జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి హేమలత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణలో భాగంగా కెపాసిటీ బిల్డింగ్ ఫర్ ప్రైమరీ లెవెల్ టీచర్స్ 5 రోజుల శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని డిఆర్పి జిల్లా పరిశీలకులు తాళ్ల తిరుపతి సందర్శించినారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవిలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ఆవశ్యకతను తెలియజేస్తూ శిక్షణలో తీసుకున్నటువంటి మెలకువలను పాటిస్తూమన పాఠశాలలో గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించి కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించాలని తెలిపారు. మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ ఉపాధ్యాయులు గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి, బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచవలెనని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు, రజాక్ పాషా, రాహుల్,వేణుగోపాల్, రాజు, శ్రీనివాస్, సరిత, ప్రవీణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



## రామగుండం లో గర్భిణి స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-గర్భిణీ స్త్రీలకు అందించే వైద్య సేవల పై రామగుండం మెడికల్ కళాశాలలో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ( ప్రజా జ్యోతి),, మే -23:**
గర్భిణి స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం వైద్య కళాశాలను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు అందించే వైద్య సేవల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సాధారణ ప్రసవాల వైపు గర్భిణీ మహిళలను ప్రోత్సహించాలని, వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పులో సిజేరియన్ ఆపరేషన్లు వీలైనంత వరకు తగ్గించాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా 100% పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రీలకు టీకాలు పూర్తి స్థాయిలో వేయాలని, కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణి మహిళలను ఆశా వర్కర్ల ద్వారా ఫాలో అప్ చేయాలని, పెయిన్ రాగానే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. గోదావరిఖని వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రిలో సీనియర్ వైద్యులు అందుబాటులో ఉన్నారని, కాంప్లికేటెడ్ కేసులకు సైతం ఇక్కడ చికిత్స అందించే అవకాశం ఉందని అన్నారు. అంతర్గాం, పుట్నూరు, గోదావరిఖని , రామగుండం పరిసర ప్రాంతాల్లో ఆశా వర్కర్ల ద్వారా జనరల్ ఆసుపత్రిలో ఉన్న వసతులను వివరిస్తూ ఇక్కడ అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని, ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లోకి వెళ్లి ప్రజలు డబ్బులు వృధా చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో టిఫా స్కానింగ్ యంత్రం కూడా అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ప్రతి నెలా రామగుండం ప్రాంతంలో ప్రభుత్వ వైద్య కళాశాల పరిధిలోని ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రజలు జనరల్ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం గోదావరిఖని లో నిర్మాణం జరుగుతున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించి నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలనీ, మరియు శారదా నగర్ లోని నర్సింగ్ కళాశాలను సందర్శించి, తరగతి గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, హెచ్. ఓ.డి.లు,డా.అరుణ, డా.శ్రీదేవి, ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజు, డాక్టర్ లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలపై కీలక అప్డేట్

**- త్వరలో షెడ్యూల్ విడుదల !**




**రామగిరి, మే 23 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణలో గతకొంత కాలంగా వాయిదా పడుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కీలక అభివృద్ధి జరిగింది. జూన్ చివరి వారం లేదా జులై మొదటివారంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ సందర్భంగా %వీుజ,్గుజ%, మున్సిపల్ ఎన్నికలూ వరుసగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

**ఎన్నికల నిర్వహణ కోసం ప్రణాళికలు :**
పెండింగ్‌లో ఉన్న పంచాయతీ బిల్లుల కోసం ఇప్పటికే రూ.153 కోట్లు విడుదల చేయగా, త్వరలో మరో రూ.300 కోట్లు విడుదల చేయనున్న ప్రభుత్వం. **జూన్ 2 నుంచి "రాజీవ్ యువ వికాసం" పేరుతో యువతకు ఉపాధి అవకాశాల్ని కల్పించే స్కీమ్ ప్రారంభం కానుంది. రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా నిధుల జమ వంటి కార్యక్రమాలు కూడా ఎన్నికల ప్రణాళికలో భాగంగా చేపడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యలపై నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చర్చలు నిర్వహిస్తున్నారు.**

**ఆగిపోయిన అర్థిక సంఘం నిధులు :**గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగియడంతో ఇప్పటికే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1600 కోట్లు నిలిచిపోయాయి. నూతన ఎన్నికలు జరగకపోతే ఈ నిధుల విడుదల సాధ్యపడదు. ప్రస్తుతం అన్ని స్థానిక సంస్థలు ఇన్‌ఛార్జ్‌ల ఆధీనంలో ఉన్న కారణంగా అభివృద్ధి పనులు మందగిస్తున్నాయి.

**కీలకం కానున్న బీసీ రిజర్వేషన్ అంశం :**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దేశవ్యాప్తంగా కులగణన ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో, ఈ బిల్లుకు ఆమోదం వచ్చే అవకాశంపై సందేహాలు నెలకొన్నాయి. వ్యతిరేకత తలెత్తకుండా ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా 42 శాతం రిజర్వేషన్

# దేశంవైపు చూడటానికే భయపడేలా చేసిన సైనికులు

**-ప్రపంచదేశాలకు భారతశక్తిని చూపించారు..-ఉగ్రకుట్రలను చీల్చి దేశమంతా ఒక్కటయ్యింది..**

**-పెద్దపల్లిలో త్రివర్ణపతాకాలతో తిరంగార్యాలీ..**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 23:** దేశప్రజల మధ్య మతవిద్వేశాలు రెచ్చగొట్టడం ద్వారా దేశ సమగ్రతను దెబ్బతీయాలని ముస్లీం ఉగ్రవాదులు పన్నిన కుట్రకు భారతీయులమంతా ఒక్కటేనని చాటి ఉగ్రకుట్రలను చీల్చి దేశభక్తిని చాటుకోవడం గొప్ప విషయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. కేంద్రప్రభుత్వ ఇచ్చిన పిలుపులో భాగంగా జమ్మూ కాశ్మీరులోని పహెల్గాం వద్ద ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతీకార దాడులను చేసి పాకిస్తాన్ దేశానికి తగిన గుణపాఠం చెప్పిన దేశ సైనికుల వెంట తామున్నామని పేర్కొంటూ జిల్లాకేంద్రంలో శుక్రవారం తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, పాకిస్తానుతో జరిపిన యుద్ధంతో ప్రపంచదేశాలు భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే ఘుఘుడలాడేలా చేశారని అభినందించారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో 34నిమిషాల్లోనే శత్రుదేశంలోకి చొరబడిమరీ ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేయడం ఎవరూ ఊహించి ఉండరన్నారు. భారతదేశంతో పెట్టుకోవాలంటే ఒకటికిరెండుసార్లు ఆలోచించే పరిస్తితి కల్పించారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాణాలకు తెగించి దేశంకోసం వీరోచితంగా పోరాడే సైనికులే దేశానికి శ్రీరామరక్షగా వారు అభివర్ణించారు.

**పాకిస్తానుకు బుద్దిచెప్పినం..-ఆరీఫ్, సైనికుడు:** పహెల్గాంలో జరిగిన ఘోరకలి తర్వాత పాకిస్తానుపై ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకోవాలని భావించినట్లు ఆపరేషన్ సింధూరులో పాల్గొన్న సైనికుడు ఆరీఫ్ తెలిపారు. దేశమంతా ఒక్కటిగా నిలిచి మావెనకాల ఉన్నారనే విషయం మాకు గర్వంగా




ఉందనిపించిందన్నారు. యువత సైన్యంలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆరీఫును ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి సన్మానించారు.

**త్రివర్ణశోభితమైన తిరంగార్యాలీ..** సిటిజన్ ఫర్ నేషన్ సెక్యూరిటీ ఆద్వర్యంలో జరిగిన తిరంగార్యాలీకి జనాలు భారీగా తరలివచ్చారు. పట్టణానికి చెందిన వ్యాపారులు, ఉద్యోగులు, అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, న్యాయవాదులు స్వచ్చందంగా ర్యాలిలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబట్టి భారత్ మాతా కీ జై, జైజవాన్ జై కిసాన్, తదితర నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే కాశీపేట లింగయ్య, నాయకులు కర్రె సంజీవ రెడ్డి, కందుల సధ్యారాణి, ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జంగ చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్ బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, కన్నం అంజయ్య, గనవేని రాజేందర్, ఎండి ఫహీం, బర్ల రమేష్ బాబు, మంథెన క్రిష్ణ, పుట్ట రవి, మౌరం నర్సింగం, మొలుగూరి రాజవీరు, తుడి రవీందర్, గౌరిషెట్టి సత్యనారాయన, కంకణాల జ్యోతీబసు, చాతరాజు రమేష్, మిట్టపల్లి వెంకటేషం, పిట్ట వినయ్, మేరుగు రవీందర్, ముస్త్యాల సంతోష్, కోల హిమగిరి, చాతరాజు నరేష్, పంపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి**

**అకాల వర్షాల నష్టాల నివారణ కోసం రైతులు రెండు వారాల పాటు ముందస్తు సాగు చేయాలి**

**రైతులకు నష్టం కలిగిస్తే నిర్లక్ష్యంగా కఠిన చర్యలు-విత్తనాల విక్రయం లో ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లకు**

**నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే -20:** పెద్దపల్లి జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం లో ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లకు నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెటి అవినాష్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని, రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వానాకాలం పంటకు అవసరమైన ఎరువులు, డీఏపి టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని, డీలర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలను ఈ పాస్ యంత్రాల్లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రీన్ మ్యాన్యూర్ స్టాక్ ను కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని అన్నారు. గత 2 సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుతం రెండింతలు అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా పంట కాలాన్ని రెండు వారాలు ముందుకు జరపాలని కోరుతున్నామని, దానికి అనుగుణంగా అవసరమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. రైతులకు ఎరువులు విత్తనాలు విక్రయించే సమయంలో పంట కాలాన్ని రెండు వారాల పాటు ముందుకు జరుపడం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల



కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడువు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటెలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెటి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు నేరుగా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ నుంచి నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కృషి చేస్తున్నామని, డీలర్లు సైతం ఈ విషయంలో పూర్తి స్థాయి సహకారం అందించాలని అన్నారు. రైతులకు ఎక్కడ నష్టాలు రాకుండా నాణ్యమైన విత్తనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతులకు ఊరు పేరు లేని విత్తనాలు అమ్మడానికి వీలు లేదని అన్నారు. దిగుబడి కూడా ప్రభుత్వ రంగ సంస్థలో తయారు చేసిన విత్తనం బాగా ఉందని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం విత్తనాల రకాలు అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లాలో కనీసం పదివేల క్వింటాళ్లు ప్రభుత్వ రంగ విత్తనాలు అమ్మాలని డీలర్లకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నింటిలో భాగస్వాములు కావాలి

**మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్**




**జమ్మికుంట,మే23( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ ఫర్ ట్రీస్ అమృత్ 2.0 లో భాగంగా మహిళలు అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు అయి ఆర్థిక పురోగతిని సాధించాలని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు ప్రాంతంలో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. జ్యోతి, సి.ఎల్ ఆర్పీ మంజులలు పరిశీలించి, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణిలు మాట్లాడుతూ మహిళా సంఘంలోని సభ్యులు రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటి, జియో ట్యాగ్ ద్వారా వాటిని విధిగా సంరక్షించాలన్నారు. మొక్కలు సక్రమంగా పెరిగే విధంగా పూర్తి భాధ్యత సంఘ సభ్యులదే ఉంటుందని అయన అన్నారు. వర్షాకాలంలో కానీ, చలి కాలంలో కానీ, ఎండ కాలంలో కానీ వాటిని సంరక్షించి, వాటి పరిరక్షించాలని అయన పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రానున్న రోజుల్లో నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలు, సంఘ సభ్యులు, ఈ ఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చిన్నముల్కనూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు

**సల్లంగా చూడో పోచమ్మ తల్లో అంటూ ప్రత్యేక పూజలు..**

**24న ఎల్లమ్మతల్లికి బోనాలు...**

**చిగురుమామిడి మే 23(ప్రజా జ్యోతి):** సల్లంగా చూడో పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి శుక్రవారం బోనాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య, ఉపాధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో డప్పు చప్పులతో ప్రతి గడప నుండి మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని శివసత్తులు నృత్యాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈనెల 24న శనివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దాదాపు కోటి రూపాయలతో భక్తులు మెచ్చే విధంగా అన్ని హంగులతో రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. భవిష్యత్తులో అందరం ఐక్యమత్యంతో మరింత పెద్ద ఎత్తున జాతరను నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య గౌడ్,ఉపాధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ గౌడ్, చిలువేరు వెంకటేష్,పైడిపెల్లి సతీష్ గౌడ్,పైడిపల్లి వెంకటేష్,పైడిపెల్లి రమేష్,పూదరి వేణుగోపాల్ గౌడ్,చిలువేరు వేణు గౌడ్, పైడిపల్లి తిరుపతి గౌడ్, పైడిపల్లి కనకయ్య గౌడ్,రంగు లక్ష్మయ్య,గట్టు రాజు గౌడ్,మద్దె సత్తయ్య, గట్టు తిరుపతి,పైడిపల్లి అంజయ్య,జాగిరి కిషన్,బుర్ర రంగయ్య,పైడిపల్లి అంజయ్య, ముంజ ఐలయ్య,పైడిపల్లి కనకయ్య,పైడిపల్లి తిరుపతి, మల్యాల శ్రీనివాస్,నోముల తిరుపతి,పైడిపల్లి అంజయ్య,గట్టు తిరుపతి,వెంకటేష్,పైడిపల్లి నరేష్,మేడి అంబదాస్,రంగు శ్రీధర్,రంగు శ్రీకాంత్,పైడిపెల్లి అనిత,బండారి చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శిక్షణ ద్వారా నైపుణ్యం పెరుగుతుంది

**తహసిల్దార్ జగదీశ్వర్ రావు**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 23:** శిక్షణ ద్వారా వ్యక్తి యొక్క నైపుణ్యత పెరుగుతుందని తహసిల్దార్ జగదీశ్వర్ రావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన్లో ఉపాధ్యాయులకు ఇస్తున్నటువంటి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై పలు సూచనలు ఇచ్చారు ఆయన రచించిన లిటిల్ బాలల కథల పుస్తకాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్పీలు స్వప్న సంపత్ వేణు కుమార్ భానుచందర్ దేవేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓసీపీ- లో తారు రోడ్డు

**- ఐఎన్టీయూసీ నేత కోట రవీందర్ రెడ్డి కృషికి ఫలితం**

**- రూ.1.80 కోట్లతో రోడ్డు మంజూరు**

**- తీరనున్న కార్మికుల ఇక్కట్లు**



**రామగిరి, మే 23 (ప్రజాజ్యోతి)** :ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-2 లో మట్టిబాట తారు రోడ్డుగా మారబోతోంది. వర్షాకాలంలో బురదతో నిండిపోయే ఈ మార్గం నుంచి ఉద్యోగులు, కార్మికులు పడ్డాయి ఇక్కట్లు ఇక తీరనున్నాయి. ఈ సమస్యపై కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాస్తవాన్ని ఐఎన్టీయూసీ ఆర్జీ- 3 ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట.రవీందర్ రెడ్డి సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఈ రహదారికి యాజమాన్యం ఏట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మంజూరు చేసిన రూ.1.80 కోట్ల నిధులతో త్వరలో రోడ్డుపనులు ప్రారంభం కానున్నాయి.ఐఎన్టీయూసీ ఆర్జీ- 3 ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట.రవీందర్ రెడ్డి ఓసీపీ-2 రోడ్డుపై సమస్యలను గని మేనేజర్ స్థాయి నుండి జనరల్ మేనేజర్, అనంతరం డైరెక్టర్లు, సీఎండీ వరకు నివేదిస్తూ, ఉద్యోగుల తరపున అనేక మార్లు చర్చలు జరిపారు. ముఖ్యంగా, ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబును కలిసి సమస్య తీవ్రతను వివరించి , మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో చివరికి తారు రోడ్డ ప్రతిపాదన ఆమోదం పొందినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియ పూర్తై, పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ తారు రోడ్డుతో పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారి నుండి మైసమ్మ దేవాలయం వరకు, అలాగే మేనేజర్ ఆఫీస్ నుండి సైట్ ఆఫీస్ వరకు నిర్మాణం కానుంది. కార్లు, బైకులు మట్టిలో దిగిపోయే పరిస్థితులకు ఇక తెరపడనుంది. ఉద్యోగులు మ్యాన్వే ప్రాంతానికి మాస్టర్‌కు వెళ్లే ప్రయాణం మరింత సులభతరం కానుంది. "ఈ రోడ్డు అనుమతికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, నర్సింహ రెడ్డిలకు కోట.రవీందర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.



# నిరుపేద యువతికి లయన్స్ క్లబ్ చేయూత

**- మానవత్వం చాటిన దాతలు**



**రామగిరి, మే 23 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి పుట్ట రజిత వివాహం శుక్రవారం జరగనుంది. 15 ఏళ్ల కిందట తన తండ్రి శంకరయ్య అనారోగ్యంతో మృతిచెందిన అనంతరం, ఆమె తల్లి రాధమ్మ ఒంటరిగా కుటుంబ బాధ్యతలు మోస్తున్నారు. ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ఈ కుటుంబానికి రజిత వివాహం భారంగా మారింది. ఈ విషయం లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి దృష్టికి రాగా, క్లబ్ అధ్యక్షుడు లయన్ మోలుమురి శ్రీనివాస్, డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, సింగరేణి యువ బలగం సభ్యులు, దాతలు వెంటనే స్పందించారు. గ్రామ ప్రతినిధి చేతి రవీందర్ సాయంతో సమాచారం అందిన తరువాత, రజితకు 17 తులాల వెండి పట్టీలు, నగదు సహాయం అందించారు. కన్నూరి సంపత్ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా ఇచ్చిన ఆర్థిక సహాయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతేకాక, లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ?22,116 నగదు సేకరించి, అదే రోజు పెళ్లి మండపంలో రజితకు అందజేశారు. ఈ గొప్ప సహకారానికి పన్నూర్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, లయన్స్ క్లబ్ మరియు సింగరేణి యువ బలగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, పూర్వాధ్యక్షులు సహ పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో లయన్స్ క్లబ్ తరపున ప్రతి ఒక్క దాతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి సహాయంతో నిరుపేద యువతుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నాలకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# ఘనంగా పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్,సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి..**

**భక్తులకు మహా అన్న ప్రసాదం ఏర్పాటు**

**ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యమైన వారికి ధన్యవాదాలు...**



**చిగురుమామిడి మే 23(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ గురుజీ ఉమేష్ స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో మహా పూర్ణాహుతి, మూర్తుల ప్రతిష్ట మహోత్సవం, శిఖర ప్రతిష్ట, శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఉదయం నుండి నిర్వహించారు.భక్తులను ఆకట్టుకునే విధంగా ఆలయాన్ని కోటి 50లక్షల రూపాయలతో అందంగా నిర్మించారు. స్వామివారిని దర్శించుకునేందుకు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్,సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి,హైదరాబాద్ యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ గుర్రం మురళీ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, విగ్రహదాతలు ఆకవరం భవాని శివప్రసాద్ లు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. 10సంవత్సరాల కాలంలో లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని నిలబెడుతూ మరో కొండగట్టుల దినదిన అభివృద్ధి చెందుతున్న భక్తుల చిరకాల వాంఛ విగ్రహ ప్రతిష్టతో నెరవేరిందని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని వారు కోరారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఆలయానికి వచ్చిన అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ యూసుఫ్ గూడా మాజీ చైర్మన్ గుర్రం మురళి గౌడ్ దంపతులు ఆలయ అభివృద్ధి కోసం లక్ష రూపాయలను,విగ్రహ ప్రతిష్ట లో గజమాలను అందజేశారు.ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆగమశాస్త్ర పండితులు నమిలికొండ రమణాచార్య స్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు నాగెల్లి లక్ష్మారెడ్డి, యజ్ఞశాల నిర్మాణ దాతలు చిట్టుమల్ల సుజాత విశ్వనాథం గుప్తా,మాజీ వైస్ ఎంపీపీ ఆకవరం భవాని శివప్రసాద్,మోహన్ రెడ్డి,నాయకులు సన్నీల్ల వెంకటేష్, గోలి బాపురెడ్డి,ముక్కెర సదానందం,బొడిగ పరుశురాములు,పిడిశెట్టి రాజు,తెరాల సత్యనారాయణ, దుద్దేల లక్ష్మీనారాయణ,కత్తుల రమేష్,పోటు మల్లారెడ్డి,రామోజు కృష్ణమాచారి,బరిగెల సదానందం,హనుమల్ల సత్యనారాయణ,జక్కుల బాబు, తెరాల అమర్,తాడం శేఖర్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగిల్ విండో సీఈఓ లను అభినందించిన

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు





**సుల్తానాబాద్ మే 23 (ప్రజా జ్యోతి):** గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సింగిల్ విండోలకు దాన్యం కొనుగోలు సెంటర్లను అప్పగించి ఒక వైపు సింగిల్ విండో ల ఆర్థిక పటిష్టతకు, మరోవైపు రైతుల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. రూ.2 కోట్ల 50 లక్షల తో నిర్మించిన కేడీసీసీబీ సుల్తానాబాద్ బ్రాంచ్ నూతన సొంత భవనాన్ని శు క్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు జిల్లా కేడీసీసీబీ అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2012 లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా శ్రీధర్ బాబు ఉన్నప్పుడు మొట్టమొదటిసారిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సింగిల్ విండోలకు కొనుగోలు సెంటర్లను అప్పగించడం జరిగిందన్నారు. నాటి నుండి వాటిని విస్తరించి గ్రామ గ్రామాన రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని తెలిపారు. వీటితో రైతుల కష్టాలు గట్టెక్కి ధాన్యాన్ని అమ్ముకోవడం సులభతరం అయిందన్నారు. ఇందులో కేడీసీసీబీ అప్పటి అధ్యక్షుడుగా కూడా ఉన్న రవీందర్రావు కూడా ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. రైతుల సంక్షేమానికి తాను మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇందులో భాగంగా ఎలాంటి కటింగులు లేకుండా వడ్లు కొనుగోలు చేయడంలో పెద్దపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే అగ్ర భాగాన నిలవడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. అలాగే, పెద్దపల్లి నియోజకవర్గంలో రూ .60 కోట్లను సన్న వడ్లకు బోనస్ గా రైతులకు చెల్లించి రాష్ట్రంలోని ముందు ఉండడం జరిగిందని చెప్పారు.

**కేడీసీసీబీ అధ్యక్షులు రవీందర్రావు మాట్లాడుతూ:** , రాష్ట్రంలో తొలిసారిగా పెద్దపల్లి జిల్లాలో పిఎసిఎస్ లకు ప్రభుత్వం సోలార్ యూనిట్లు మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని కేడీసీసీబీ అధ్యక్షుడు కొండూరు రవీందర్రావు అన్నారు. రైతుల సంక్షేమానికి తమ బ్యాంకు అభివృద్ధికి సింగిల్ విండోల అభివృద్ధికి ఎమ్మెల్యే విజయ రమణారావు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు, మంథని, రామగుండంలో ఒకటి చొప్పున సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందని, ఈ ఉత్పత్తుల ద్వారా ఆయా సింగిల్ విండోలు ఆర్థికంగా లాభాలు గడిస్తాయన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కేడీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీఈఓ సత్యనారాయణరావు, జిల్లా డైరెక్టర్లు, వివిధ సింగిల్ విండోల చైర్మన్లు, కార్యదర్శులు శంకరయ్య గౌడ్ రమేష్, సతీష్ సంతోష్ నబీరుద్దీన్ బ్యాంకు ఇన్చార్జి మేనేజర్. కీర్తన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిరి మహేందర్, డి. దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, భూషణవేణి రాజ గౌడ్ కోట శ్రీనివాస్ రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులు నిబంధనలు అతిక్రమించొద్దు

- రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ తెచ్చుకోవాలి
- పంట చేతికొచ్చే వరకు రసీదు భద్రపరుచుకోవాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, మే 23, (ప్రజాజ్యోతి):** ఫర్టిలైజర్ వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్డు మార్గంలో పలు ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి విత్తనాల నిల్వ, అమ్మకాలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని డీలర్ కు సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ ఆశ్రయించరాదని అన్ని ఎరువులు, విత్తనాలను గరిష్ట చిల్లర ధర ప్రకారమే విక్రయించాలని ఆదేశించారు. అవసరాన్ని బట్టి ఎరువులు నిల్వ చేసుకోవాలని సూచించారు. దుకాణంలో ఉన్న ఎరువులు, విత్తనాల ధరలతో బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ వెంట తెచ్చుకోవాలని.. పంట చేతికి వచ్చేవరకు రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఏడీఏ కె. రణధీర్ కుమార్, కరీంనగర్ అర్బన్ ఏవో ఎం. హరిత తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువు లోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**సుల్తానాబాద్ మే 23 (ప్రజా జ్యోతి):** రైస్ మిల్లుల వద్ద ధాన్యం సకాలంలో దించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామంలోని లోని మిథీలా ఇండస్ట్రీ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలిస్తున్నామని, మిల్లులో వద్ద ధాన్యం వేచి ఉండకుండా వెంటనే దించుకోవాలని, ఎక్కడ ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అందించిన ధాన్యానికి సంబంధించి సీ.ఎం.ఆర్. రైస్ ను నిర్దేశిత గడువు లోగా సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, డి.టి.సి.ఎస్.లు మహేష్, రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూత్రపిండాల వ్యాధులకు మాజికాల్ రికావరి వైద్యం

## యశోద హాస్పిటల్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అరుణ్ కుమార్ పొన్న



**కరీంనగర్ బ్యూరో, మే 23, (ప్రజాజ్యోతి):** మూత్రపిండాల వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న 40ఏళ్ళ మహిళ రోగికి ఎలాంటి శస్త్రచికిత్సలు, డయాలసిస్ లేకుండా నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అరుణ్ కుమార్ వైద్యం అందించి కాపాడారు. యశోద హాస్పిటల్స్ కరీంనగర్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలో కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టుగా ఉన్న డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ మూత్రపిండాల గాయం, వ్యాధులు నిశబ్దంగా హాని కలిగిస్తాయని తీవ్రమైన వ్యాధిని ముందుగానే తెలుసుకుని వైద్యం చేస్తే రికవరీ ఉంటుందన్నారు. అందుకు ఇటీవల తీవ్రమైన కిడ్నీ వ్యాధి నుండి కోలుకున్న సిరిసిల్లకు రాధ అనే మహిళ ఉదాహరణ అని అన్నారు. రాధా అనే మహిళ స్థానిక ఆర్ఎంపి డాక్టర్ దగ్గరికి వెళ్లగా నొప్పి నివారణకు(ఎన్ స్ ఏ ఐ డి)ఇంజెక్షన్ వేయడంతో తీవ్రమైన బలహీనత, వాంతులు రావడం వల్ల తమ వద్దకు చికిత్స కోసం వచ్చినట్లు తెలిపారు. ఆమెకు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా సిరం క్రియేటినిన్ 6 ఉన్నట్లు తేలిందన్నారు. తరువాత రెండు రోజుల్లోనే క్రియేటినిన్ 10 కి చేరడంతో తీవ్ర అస్వస్థతకు గురి కావడం జరిగిందన్నారు. మూత్రపిండాలు వైఫల్యం జరిగిందని గుర్తించినప్పటికి డయాలసిస్ కు వెళ్లకుండా ఖచ్చితమైన రోగనిర్ధారణపై దృష్టి పెట్టవల్సి వచ్చిందన్నారు. ఒక కిడ్నీ తక్షణమే బయాప్సీ నిర్వహించామన్నారు. తద్వారా మూత్రపిండాల వ్యాధిని గుర్తించి (ఎన్ స్ ఏ ఐ డి) ఇంజెక్షన్ తో ఆమెకు అలర్జీప్రతి చర్య ఉన్నట్లు నిర్ధారణ కాగా సరైన నిర్వహణలో డయాలసిస్ అవసరం లేకుండానే ఆమె మూత్రపిండాల పని తీరు మెరుగు పడిందన్నారు. ఆమె సరైన జీవితానికి వచ్చిందన్నారు. ముందుస్తుగా మూత్రపిండాల వ్యాధిని గుర్తించి కిడ్నీ బయాప్సీ అవసరమైనప్పుడు రోగ నిర్ధారణకు ఒక శక్తివంతమైన సాధనంగా గుర్తించాలన్నారు. ప్రజలు, సాధారణ వైద్యులు సంకేతాల నుండి అప్రమత్తంగా ఉండాలని కిడ్నీ సమస్యలు తలెత్తుతే మందులను వాడకూడదని తెలిపారు. ఈ సమావేశంలో కిడ్నీ చికిత్స నుండి కోలుకున్న సిరిసిల్లకు చెందిన మహిళతో పాటు సోమాజిగూడ యశోద ఆసుపత్రి వైద్యులు, కరీంనగర్ యశోద ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# క్వార్టర్ల కేటాయింపులో పారదర్శకతపై అనుమానాలు

### - కౌన్సిలింగ్ వల్లే కేటాయింపులన్న నమ్మకం లేదని కార్మికుల వాదన

**రామగిరి, మే 23 (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ పరిధిలో ఉద్యోగుల క్వార్టర్ కేటాయింపు ప్రక్రియపై మరోసారి అనుమానాలు నెలకొన్నాయి. శుక్రవారం జరిగిన కౌన్సిలింగ్‌కు 171 ఖాళీ క్వార్టర్లకు, 66 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, కేవలం 19 మంది మాత్రమే హాజరయ్యారు. ఇందులో 18 మందికే క్వార్టర్లు కేటాయించగా, మిగతావారు ఎందుకు హాజరుకాలేకపోయారన్నది ఆసక్తికరమైన చర్చకు దారి తీస్తోంది. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే వారికే క్వార్టర్లు కేటాయిస్తారన్న నిబంధన ఉండగా, అసలు దరఖాస్తుదారులు ఎందుకు దూరంగా ఉన్నారు? ఈ ప్రశ్నకు సమాధానం వెలుగు చూడకపోతుండటం ఉద్యోగుల్లో అనేక అనుమానాలకు దారితీస్తోంది. పలువురు కార్మికు "బహుశా కౌన్సిలింగ్‌కు హాజరుకాకుండానే క్వార్టర్ కేటాయింపులు జరిగే మరో వ్యవస్థ యదాస్థితిలో ఉండొచ్చన్న సందేహం తలెత్తుతోందనీ, అందుకే కౌన్సిలింగ్ నామమాత్రంగా మిగిలిపోతుందని పలువురు కార్మికులు తమ ఆసానాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా "ముందస్తుగా ఎవరికివ్వాలో నిర్ణయాలు తీసుకొని ఉంటారన్న భావన వల్లే, హాజరులో ఆసక్తి తగ్గిపోతుందని బాహాటంగానే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం వాదనకే పరిమితమా? లేక కేటాయింపు విధానంలో నమ్మకాన్ని కోల్పోయిన కార్మికుల అభిప్రాయాలకు నిదర్శనమా? అన్నది


శుక్రవారం క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

తేలాల్సి ఉంది. ప్రస్తుతం 171 ఖాళీ క్వార్టర్లు ఉండగా, వాటిలో కేవలం 18 మందికే కేటాయింపులు జరగడం, మిగతావి ఇంకా యథాతథంగా ఉండిపోవడం, అవసరమైన ఉద్యోగులకు ఆ అవకాశం ఎందుకు అందడంలేదన్న దిశగా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో, కేటాయింపులో నైతిక స్పష్టత, ప్రక్రియలో పారదర్శకత, సమాచారం పంపిణీలో సమర్థత ఎ అన్నీ అధికార యంత్రాంగం సమర్థించాల్సిన అంశాలుగా ముందుకొస్తున్నాయి. ఈ అంశాలపై స్పష్టత ఇవ్వకపోతే, విధానం పట్ల కార్మికుల, విశ్వాసం మరింతగా దెబ్బతినే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

# సిరిసేడు లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### రైతులకు వివిధ పంటలపై అవగాహన సదస్సు

**ఇల్లందకుంట,మే23( ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలం సిరిసేడు లోని రైతువేదిక లో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మండల వ్యవసాయ విస్తరణ అధికారి మమత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాస రావు, ఉద్యానవన అధికారి మంజువాని, జమ్మికుంట అగ్రికల్చర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ... యూరియా వాడకం తగ్గింపు, రసాయనాల వాడకం, సాగు నీటి ఆదా, పంటల మార్పిడి, చెట్లను పెంపకంపై అవగాహన కల్పించారు.. రైతాంగం ఎదుర్కొంటున్న పలు సవాళ్లకు సూచనలు, సూచనలు అందించారు. పామ్ ఆయిల్ సాగు ద్వారా ఉండే లాభాలు రైతులకు అయ్యే పెట్టుబడి వివరాలను తెలిపారు. కూరగాయల సాగులో మెలకువలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పంటలకు



ఎలాంటి సబ్సిడీలు అందిస్తున్నారో రైతులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా రైతులు జూన్ 6 లోపు నమోదు చేసుకోవాలని సూచించారు...ఈ కార్యక్రమానికి సిరిసేడు,మర్రివానిపల్లి,భోగంపాడు,పాతర్లపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు డ్రైనేజీలకు 51 లక్షల రూపాయలు మంజూరు

**రాయికల్ మే 23 (ప్రజా జ్యోతి)** అల్లిపూర్ గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి వర్షాలు పడితే నడవలేని స్థితిలో రోడ్లు ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు ఎన్నోసార్లు అధికారులకు నాయకులను విన్నవించుకున్న స్పందన లేకపోవడంతో



గ్రామస్తులు రాయికల్ మండల మాజీ కో అప్షన్ మెంబర్ యం.ఏ.మోథీద్ దృష్టికి తీసుకెళ్లగా మోథీద్ గ్రామంలోని పలు విధులలో ఉన్న ప్రధాన రహదారుల మరియు డ్రైనేజీల సమస్యలను ఎమ్మెల్యే తో వివరించగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంటనే స్పందించి 41 లక్షల రూపాయలు సీసీ రోడ్లకు 10 లక్షల రూపాయలు డ్రైనేజీలకు నిధులు మంజూరు చేసారు మంజూరు అయిన పనులు మోథీద్ ఆధ్వర్యంలో దాదాపు 26 లక్షల రూపాయల పనులు పూర్తి అయ్యాయి మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మోథీద్ మాట్లాడుతూ అల్లిపూర్ గ్రామన్ని ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుంటాం ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో పరిష్కరించుకుంటాం అలాగే అభివృద్ధిలో ముందుంటాం మిగిలిన పనులు త్వరలో ఎమ్మెల్యే ప్రారంభిస్తారు అన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను అభినందిస్తున్నారు డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి చేయడమే వారి లక్ష్యం అని చాల సార్లు చెప్పారు అన్న విదంగా పనులు కూడా జరుగుతున్నాయి అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. అలాగే గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి స్వయానా దగ్గరుండి పనులను చేయిస్తున్న మోథీద్ కు అభినందిస్తూ హర్షిస్తున్నారు. గ్రామంలో యువకులు సీసీ రోడ్డు ఫోటోలను వాట్సాప్ గ్రూపులలో రోడ్డుకు ముందు రోడ్డు వేసిన తర్వాత ఫోటోలను పెట్టు సంతోషాన్ని వ్యక్తం చేస్తు వారి యొక్క ఫోన్లలో స్టేటస్ పెడుతున్నారు అల్లీపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు సహకరిస్తున్న మోథీద్ కు గ్రామ ప్రజలు యువకులు నాయకులు అభినందిస్తున్నారు.

## రిసెప్షన్ వేడుకలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**కొనరావుపేట: మే.23( ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని సుద్దాల గ్రామానికి చెందిన బుర్ర శ్రీకాంత్ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అతని వెంట ఉప్పుల శంకర్ కచ్చకాయల మహేష్ రాజయ్య భాస్కర్ జగన్ మల్లేశం సాయి తదితరులు ఉన్నారుధ

## మహిళా అదృశ్యం.. మిస్సింగ్ కేసు నమోదు

**కరీంనగర్ క్రైం,మే 23 ,ప్రజాజ్యోతి:** కరీంనగర్ కిసాన్ నగర్ కు చెందిన ఓ మహిళ అదృశ్యమయిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. త్రీటౌన్ సీఐ జాన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ కిసాన్ నగర్ కు చెందిన చెల్లోజు మమత(36) మే 22వ తేదీన ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయింది,మహిళా భర్త గంగా



చారి,కుటుంబ సభ్యులు ఎంత వెతికిన కనిపించలేదు,దీంతో కరీంనగర్ 3టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు,మహిళా ఇంట్లో నుండి వెళ్ళినప్పుడు మెరూన్ కలర్ చీర ధరించి వుందని ఎత్తు 5'2' ఉంటుందని తెలిపారు,ఎవరికి అయినా తప్పిపోయిన మహిళ కనిపిస్తే కరీంనగర్ త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో తెలపగలరని సీఐ అన్నారు,

## అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ

**ఇల్లందకుంట, మే23( ప్రజాజ్యోతి):**



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు అంగన్వాడి సెంటర్ - 1 కి భవన నిర్మాణానికి అధికారులు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.. అంగన్వాడి పాఠశాల ప్రారంభం నుండి సొంత భవనం లేక ప్రభుత్వ పాఠశాలలో ఒక గదిని కేటాయించగా అందులోనే అంగన్వాడి విద్యార్థులకు విద్యాబోధన సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడడంతో అంగన్వాడీ టీచర్ రాజమణి సూచన మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన భవనాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో 12 లక్షల వ్యయంతో నిర్మించడానికి నిధులు కేటాయించడం తో భవన నిర్మాణ కార్యకలాపాలు ప్రారంభించారు.. ఈ భూమి పూజలో ఇల్లందకుంట ఎంపీడీవో పుల్లయ్య, సిరిసేడు గ్రామపంచాయతీ ప్రత్యేక పాలన అధికారి శ్రీనివాసరావు, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, డి ఈ శ్రీకాంత్, ఏఈ శివ కుమార్, అంగన్వాడీ టీచర్ రాజమణి,సరిత, మాజీ సొసైటీ చైర్మన్ బీనవేని మహిపాల్, రామకృష్ణ, కారోబార్ రాంబాబు పాల్గొన్నారు..

## తాబేలు ఆకారంలో పులగంధ

**జగిత్యాల, మే 23,(ప్రజాజ్యోతి)**



జగిత్యాల పట్టణంలోని తులసి నగర్ కు చెందిన సిరికొండ విష్ణు స్థానిక రైతుబజార్ కు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేయగా తాబేలు ఆకారంలో ఉన్న పులగంధ చూసి ఆశ్చర్యానికి గురయ్యారని మా ప్రతినిధికి తెలిపారు.ఈ తాబేలు ఆకారంలో పులగంధ కట్ చేసి కూర చేసుకుందాం అంటే మనసు ఒప్పక అలాగే ఉంచాను అని తెలిపారు.అపర ఏకాదశి సందర్భంగా విష్ణు మూర్తి ప్రీతి ప్రత్యమైన తాబేలు ఆకారం లభించడం మాకు అదృష్టం అని చెప్పి సంతోషాన్ని వ్యక్తపరిచాడు.

## మానవత్వం చాటుకున్న పోలీస్

**జగిత్యాలటౌన్, మే23, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడలి వద్ద విధులు నిర్వహిస్తున్న రాజేష్ గౌడ్ ఒక వృద్ధురాలు నడిచి వెళుతున్న సమయంలో రోడ్ దాటడం లో ఇబ్బందులు పడటాన్ని చూసి వృద్ధురాలు దగ్గరికి వెళ్లి చేయి పట్టుకొని రోడ్ దాటించి తను ఎక్కడికి వెళ్ళాలి అని తెలుసుకొని ఆ అమ్మని తన స్వంత డబ్బులతో ఆటోలో పంపించి శభాష్ పోలీస్ అనిపించుకున్నాడు

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో అపర ఏకాదశి సందర్భంలో ప్రత్యేక కుంకుమ పూజలు

**జగిత్యాల టౌన్,మే23,ప్రజాజ్యోతి:**



శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో ఏనిమిదవ శుక్రవారం తేదీ: 2025 మే 23 వ తారీకు శుక్రవారం ఏకాదశి రోజున అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం ను పఠించారు మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం ను సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.అలాగే ప్రతి శుక్రవారం అమ్మవారి కి సమర్పించిన ఒడి బియ్యాన్ని ప్రసాదంగా మాతలకు విచ్చేసినటువంటి భక్తులకు సమర్పించబడతాయని తెలిపారు అలాగే మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొంది సుఖశాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొద్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు వడ్లగట్ల స్వాతి, భారతాల గీత, లత, లక్ష్మి 'తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల,మే 23,(ప్రజాజ్యోతి)**

జగిత్యాల రూరల్ మండలం చల్గల్ వ్యవసాయ మార్కెట్ లో మరియు కోనాపూర్, తిప్పన్నపేట గ్రామంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులు అధైర్య పడవద్దు అని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి చర్యలు తీసుకున్నాం అని అధికారులతో మాట్లాడానని తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మల్లారెడ్డి మాజీ ఏయంసి ఛైర్మెన్ లు దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి పెండెం రాములు బాల ముకుందం కోల శ్రీనివాస్ గంగారెడ్డి అధికారులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో భారీ తిరంగా ర్యాలీ

**జమ్మికుంట, మే23( ప్రజాజ్యోతి):**



జమ్మికుంట పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో శుక్రవారం భారీ తిరంగా ర్యాలీని నిర్వహించారు..ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో జమ్మికుంట లో గాంధీ చౌరస్తా నుంచి భారీ తిరంగా ర్యాలీని అంబేద్కర్ చౌరస్తా వరకు చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తిరంగా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో ఉగ్రవాదులు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని , ఉగ్ర మూకల దాడిని యావత్ దేశం ముక్తకంఠంతో ఖండించిందని తెలిపారు. టెర్రరిస్టులకు పాకిస్తాన్ దేశం అడ్డగా మారిందని,అనేక ఉగ్ర సంస్థలు ఇక్కడి పాకిస్తాన్ కేంద్రంగానే (టెర్రరిస్ట్ యూనివర్సిటీ) తమ సంస్థ కార్యకారపాలను కొనసాగిస్తున్నా యన్నారు. ఆపరేషన్ సింధూర్ తో ఇండియన్ ఆర్మీ తమ సత్తా చాటి , దేశశక్తిని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. టెర్రరిస్ట్ స్థావరాలను పూర్తిస్థాయిలో భారత సైన్యం మట్టు పెట్టిందని , వందమంది ఉగ్రవాదులను , ఉగ్ర ముఖ్య నేతలను ఇండియన్ ఆర్మీ హత మార్చిందని పేర్కొన్నారు . దీంతో దాయాది దేశం, ఉగ్రమూకలు తోక ముడిచాయని, మూడు రోజుల్లోనే కాళ్ల బేరానికి వచ్చాయన్నారు. 26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికి దక్కుతుందన్నారు...ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పోరాడి అమరులైన వీర జవాన్లకు, వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, జమ్మికుంట రూరల్ అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, వీణవంక అధ్యక్షులు నరేష్, హుజూరాబాద్ అధ్యక్షులు తుర్పాటి రాజు, మాజీ జడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్, శీలం శ్రీను, పుప్పాల రఘు, వ్యాపారవేత్త ఆకుల రాజయ్య, సామల ప్రతాప్ రెడ్డి, డాక్టర్ ముక్కా రాజేశ్వరయ్య, ఉడుగుల సురేష్, శీల జయప్రకాష్, గాండ్ల సంపత్, పల్లెపు రవి, అప్పం మధు, మోతె స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత

### అన్నీ తానై స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

**జగిత్యాల, మే 23,(ప్రజాజ్యోతి)**



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భగా భద్రతా ఏర్పాట్లు ట్రాఫిక్ మేనేజ్మెంట్ అత్యవసర సేవల ఏర్పాట్లను సమీక్షించారు. భద్రతా ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేస్తూ, పోలీస్ అధికారులకు, సిబ్బందికి సెట్ ద్వారా సూచనలు, ఆదేశాలు ఇస్తూ అధికారులను, సిబ్బందిని సమన్వయ పరుస్తూ, రాత్రి వేళల్లో కూడా పటిష్టమైన బందోబస్తు ఉండేలా, అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే స్పందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అంతేకాక, భక్తులతో స్వయంగా మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. హనుమాన్ జయంతి నేపథ్యంలో ప్రజల భద్రతే ముఖ్యమని, అన్ని విభాగాల సమన్వయంతో హనుమాన్ జయంతిని శాంతియుతంగా సురక్షితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఉపాధ్యాయ శిక్షణ ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాలను తనిఖీ



**జగిత్యాల్ టౌన్,మే 23,(ప్రజాజ్యోతి)**

జగిత్యాల లోని వాల్మీకి ఆవాసం గెజిటెడ్ హెడ్మాస్టర్ల గొల్లపల్లి ఎండపల్లి వెల్గటూర్ ధర్మపురి మండలాల్లో ప్రాథమిక స్థాయిలో బోధించుచున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకులు దుర్గాప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి హెడ్మాస్టర్లను ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ హెడ్మాస్టర్లు పాఠశాల బాధ్యతను పూర్తిగా వహించి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తూ ఉపాధ్యాయులను ఎప్పటికప్పుడు కార్యోన్ముఖులను చేయాలని సకాలంలో అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఇట్టి శిక్షణలో నేర్చుకున్నటువంటి అదేవిధంగా ఇతరుల ద్వారా పంచుకున్న కొత్త విషయాలను విద్యార్థులందరికీ పాఠశాలల్లో అమలు చేస్తూ విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు నిర్మించేలా కృషి చేయాలని ,ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ బలోపేతం చేయాలని, విద్యార్థులకు ఎట్టి అసౌకర్యం లేకుండా కొత్త కొత్త టీచింగ్ ప్రాక్టీస్ ద్వారా విద్యను అందించాలని సూచించారు. అనంతరం గొల్లపల్లి మండలంలోని చిలువకోడూరులో స్వశక్తి మహిళల ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యంగా చక్కగా సకాలములో దుస్తులు కుట్టి బడులు తెరిచే నాటికి ముందుగానే అందించాలని పలు ప్రశ్నలు వేసి మహిళలకు తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము కరీంనగర్ జిల్లా డైట్ ప్రిన్సిపల్ మొండయ్య జిల్లా కోఆర్డినేటర్లు, ఆయా మండలంలోని విద్యాధికారులు ఏపీవో రమణ తదితరులు పాల్గొన్నారు.